క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను బుధవారం వేలం పాట కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఫకీరా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాలకు వేలం పాట వేస్తున్నామని, వేలంలో పాల్గొనే వ్యక్తులు 50 శాతం డిపాజిట్ చెల్లించాలని కోరారు. ఉదయం 10.30లకు వేలం పాట ప్రారంభమవుతుందన్నారు.

ఆర్థికసాయం అందజేత



వెంకటాపురం(కె): మండల పరిధిలోని పెంకవాగు గ్రామంలో కుర్సం దిలీప్ వైద్యఖర్చులకు చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. దిలీప్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడన్నారు. వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో దిలీప్‌కు వైద్య ఖర్చుల కోసం రూ. 4 వేలను జెడ్పీటీసీ పాయం రమణ అందజేశారు. వారి వెంట చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు చిడెం సాయిప్రకాష్, చిడెం సాయితేజ, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

ముగిసిన 'పది' పరీక్షలు



ఏటూరునాగారం: ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల 3న ప్రారంభమైన పరీక్షలు మంగళవారం చివరి పరీక్షను విద్యార్థులు రాసి సంతోషంగా ఇళ్లకు వెళ్లిపోయారు. పరీక్ష కేంద్రాల నుంచి సంతోషం వ్యక్తం చేస్తూ బయటకు వచ్చారు. సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రాజు, ఎస్సై రమేష్‌లో బందోబస్తు నిర్వహించారు. ఎంఈఓ సురేందర్ సెంటర్లను తనిఖీ చేశారు. మొదటి రోజు 428 నుంచి ఆఖరి పరీక్ష వరకు కూడా అంతే మంది పరీక్షలు రాయడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు వారి వారి వాహనాల్లో తరలివెళ్లారు.

చెక్కుల పంపిణీ



ములుగు రూరల్(గోవిందరావుపేట): అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తున్న బాధితులకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం అందించారు. మంగళవారం ఎమెల్యే సీతక్క ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండలం పస్రా, బుస్సాపూర్ గ్రామాల బాధితులు మందాడి వీరారెడ్డి, కన్నె సాంబయ్య, కమలమ్మ, దాసరి అశోక్‌లకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, దాసరి సుధాకర్, పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాములు, పాలడుగు వెంకటక్రిష్ణ, శ్రీకాంత్, సోమయ్య, లింగారెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం



పార్వతి

మంగపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బాడిష పార్వతి (28) వారం రోజుల క్రితం అదృశ్యమైనట్లు ఎస్సై తాహెర్‌బాబా మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణపల్లికి చెందిన బాడిష నాగేంద్రబాబుతో 12 ఏళ్ల క్రితం పార్వతికి వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈనెల 4న ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వారం రోజులుగా వెతికినా ఎలాంటి సమాచారం లభించకపోవడంతో భర్త నాగేంద్రబాబు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

క్రీడా స్థలం కేటాయింపు



చిట్యాల: మండల కేంద్రంలో మెగా క్రీడామైదానం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించారు. మంగళవారం జిల్లా స్పోర్ట్స్ అధికారిని సునీతకు కేటాయించిన స్థల పత్రాన్ని తహసీల్దార్ సుమన్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం

- జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



ములుగు : పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్ చెర్‌పర్సన్ నాగజ్యోతి

ములుగు : అంటరానితనం, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడు జ్యోతిబాపూలే అని, ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం అని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. జిల్లాకేంద్రంలో మంగళవారం పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. లింగ వివక్షతకు తావులేకుండా అన్ని వర్గాలకు విద్యాఫలం అందేలా చేశారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిప్యూటీ సీఈఓ రమాదేవి, బీఆర్‌ఎస్ ములుగు అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, శ్రీధర్‌వర్మ, అజహర్, నగేష్, సుధీర్, రామకృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: సామాజిక తొలి విప్లవకారుడు మహాత్మాజ్యోతిబాపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక బీసీ వసతి గృహంలో పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బోజు రాజేంద్ర చారి, ఉపాధ్యాయులు కొర్ర రాజన్న, రాములు, శశిధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో

ఏటూరునాగారంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలే 197వ జయంతి వేడుకలను బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు ఏంపెల్లి రాజు, బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు చౌలం వికాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు వావిలాల కిషోర్ కుమార్, దేపాక సాగర్, మల్లయ్య, రమేష్, సంపత్, నరసింహ, శ్రావణ్, శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో...

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిటమట రఘు మహాత్మా శ్రీ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి రాంబాబు, సాధన పెల్లి లక్ష్మయ్య, నెగరికంటి ముత్తేష్, సోదారి హరీష్, వలస మొండయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో పూలే జయంతి వేడుకలను బీజేపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ ములుగు జిల్లా ఇన్‌చార్జ్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఈక మహాలక్ష్మి, గండెపల్లి సత్యం, గంగా, చక్రవర్తి, ఎలేందర్, నవీన్, శ్రీనివాస్, జనార్దన్, ప్రణయ్, రాకేష్, పాల్గొన్నారు.

ములుగు రూరల్: సామాజిక తత్వవేత్త జ్యోతిబాపూలే అని కాశిందేవిపేట సర్పంచ్ అహ్మద్‌పాషా అన్నారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గుండా రఘు, సుధాకర్, ఐలుమల్లు, రఫీ, అశోక్, మొగిలి, రవి, దేవేందర్, గణేష్, రాజేందర్, కిరణ్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట మండలం పస్రాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జ్ ఇరుగు పైడి మాదిగ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మడిపెల్లి శ్యాంబాబు, రవీంద్రాచారి, కృష్ణ ప్రసాద్, దుర్గారావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిమ్న వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిబాపూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆ సంఘం, దళిత, ప్రజాసంఘాల నాయకులు, అకినేపల్లి మల్లారంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజమళ్ల సుకుమార్ ఆధ్వర్యంలో భారతదేశ పితామహుడు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువరు వక్తలు మాట్లాడుతూ నిమ్న వర్గాల హక్కులు, స్త్రీల సాధికారత, రైతుల కోసం, సమాజ ఉద్ధరణకోసం ఆయన చేసిన పోరాట విజయాలను కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్, ఆర్‌ఐ కుమారస్వామి, ఎంపీడీఓ శ్రీధర్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, అంబేడ్కర్ యువజన సంఘం, రాజయకీయ పార్టీల నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, జ్వాలా యూత్ అధ్యక్షుడు కోడెల నరేష్, బసారికాని హరికృష్ణ, ఎంపెల్లి సమ్మయ్య, కాంతారావు, సురేష్, సతీష్, బొర్రయ్య రమేష్, ప్రవీణ్, శ్రీను, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : బీసీ హాస్టల్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాగరాజు



ములుగు రూరల్ : పూలే చిత్రపటం నివాళులర్పిస్తున్న సర్పంచ్ అహ్మద్‌పాషా



మంగపేట : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి



డీఆర్‌ఓ రమాదేవికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ములుగు రూరల్: నిరుపేద గిరిజన గుడిసెవాసులకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం డీఆర్‌ఓ కూతాటి రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందరావుపేట మండలం పస్రా శివారులో సర్వే నెంబర్ 109 ప్రభుత్వ భూమిలో గిరిజనులు, నిరుపేదలు సుమారు 500 మంది గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నా రు. ప్రభుత్వ భూమిని భూస్వాములు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పట్టాలు పొందారని అ న్నారు. ఉన్నతాధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిగా గుర్తించారని అన్నారు. ఏజెన్సీ చట్టంప్రకారం గుడిసెవాసులకు జీఓ నెంబర్ 58 ప్రకారం పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రత్నం రాజేందర్, గొంది రాజేష్, పాయం శారద, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న గ్రామపెద్దలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు భక్తాంజనేయస్వామి ఆలయం నుంచి ఓడవాడ వరకు మంగళవారం సాయంత్రం శ్రీ ఆంజనేయస్వామి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. యాత్రను చైతన్య యూత్ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దీనబాంధస్వామి ప్రారంభించారు. హనుమాన్ దీక్షాపరులు గురుస్వాములు గీకురు రమేష్, గాడిచర్ల సాంబయ్య ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి మాలధారులు శోభాయాత్రలో హనుమాన్ జెండాలను చేతబూని నినాదాలు చేస్తూ పాదయాత్రను కొనసాగించారు. ప్రత్యేక రథంలో హనుమాన్ ఉత్సహ విగ్రహాన్ని ఊరేగింపుగా సాగగా భక్తులు రథం ముందు నీళ్ల ఆరబోసి కొబ్బరికాయలు కొట్టి దర్శించుకున్నారు. అర్చకులు యల్లప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ, యల్లప్రగడ సూర్యనారాయణ, మణిశర్మ, రాధాకృష్ణ, సుదర్శనస్వామి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రలో ముందుకు కదిలారు. కార్యక్రమంలో జాస్తి శ్రీకాంత్, పోగుల లక్ష్మీనారాయణ, బ్రహ్మం, కార్తీక్, కత్తెర శ్రీను, పిట్టల శివ, కాళ్ల రామకృష్ణ, గుంత రమేష్, శ్రీకాంత్, బచ్చు సతీష్, అలువాల శ్రీనివాస్, 100 మంది అంజన్న స్వాములు పాల్గొన్నారు.

నిరుద్యోగుల మార్చ్‌ను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

మంగపేట: ఈనెల 15న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే నిరుద్యోగుల మిలియన్ మార్చ్‌కు మండలంలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ ములుగు జిల్లా ఇన్‌చార్జ్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు లోడె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న బీజేపీకి నిరుద్యోగులు మద్దతు తెలుపాలన్నారు. బీజేపీ జిల్లా, మండల కమిటీ నాయకులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు నిరుద్యోగ యువతీ యువకులతో మాట్లాడి మిలియన్ మార్చ్‌కు తరలివచ్చేలా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దంతెనపల్లి నరేందర్, మండల నాయకులు రాజు, యాకస్వామి, సమ్మయ్య, రవీంద్ర, శ్రీనివాసాచారి, రామకృష్ణ, మధుకర్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి విద్యుత్ ఉద్యోగుల సమ్మె సైరన్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

మొగుళ్లపల్లి: తెలంగాణ స్టేట్ పవర్ జాయింట్ యాక్షన్ కమిటీ నేతృత్వంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై ఈనెల 17 నుంచి విద్యుత్ ఉద్యోగుల సమ్మె సైరన్ పోస్టర్‌ను మంగళవారం టీఎస్‌పీఈ జేఏసీ జిల్లా కో చైర్మన్ కట్ల సదయ్య, డివిజన్ అధ్యక్షుడు జక్కు రాజేందర్ మొగుళ్లపల్లి మండల కేంద్రంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని, ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ అమలు చేయాలని వేతన సవరణ కనీసం 25 శాతం అమలు చేయాలని, అన్ మ్యాండ్ కార్మికులను ఎస్పీడీసీఎల్‌లో పర్మనెంట్ చేశారే కానీ.. ఎన్పీడీసీఎల్‌లో పీఎఫ్ లేదని సాకుతో పర్మినెంట్ చేయలేదన్నారు. తక్షణమే అన్ మ్యాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని మిగతా పీస్ రేట్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనిఖెడల ఈ నెల 17 ఉదయం నుండి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రమోద్, సబ్‌ఇంజనీర్ హరీష్, విద్యుత్ కార్మికులు నిమ్మల మల్లేశం, విష్ణు, మహేందర్ రెడ్డి, రమేష్, కిరణ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు రుణాల లబ్ధిదారుల ఎంపిక

మొగుళ్లపల్లి: మైనారిటీ వెల్ఫేర్ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ క్రిష్ణవేణి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు మధ్యాహ్నం ఒంటి గంటకు సంబంధిత పత్రాలు ఆన్‌లైన్ అప్లికేషన్ ఫాం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులం, ఆదాయం, పుట్టిన తేదీ, తదితర పత్రాలను వెంట తీసుకురావాలన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న సూడి కృష్ణారెడ్డి

వెంకటాపురం(కె): గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణా రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో కట్ల నర్సింహాచారి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, నాయకులు గ్యానం వాసు, కంటెం సత్యం, వంకా రాములు, బీరెడ్డి సాంబశివ తదితరులు ఉన్నారు.

వంట కార్మికురాలు ఆత్మహత్యాయత్నం



రమను పరామర్శిస్తున్న రవీందర్

ములుగు రూరల్: పాఠశాల ప్రధానోపాధ్యాయుడి వేధింపుల కారణంగా మధ్యాహ్న భోజన వంట కార్మికురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. మంగళవారం ములుగు ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికురాలు నర్రా రమను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం కటాక్షపూర్ ఎంపీపీఎస్‌లో ఏడు సంవత్సరాలుగా వంట కార్మికురాలిగా పని చేస్తుందని తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం తన అనుమాయులకు అవకాశం కల్పించేందుకు రమను వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వేధింపులకు పాల్పడిన ప్రధానోపాధ్యాయుడిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ధర్మాల రాంమూర్తి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



ఎస్సై శ్రీకాంత్‌రెడ్డికి విరాళం ఇస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

టేకుమట్ల: గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం రేగొండ మండలంలోని దమ్మన్నపేటలో మేము సైతంలో భాగంగా సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లోని కూడళ్లలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోకి వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడే వ్యక్తులను సులభంగా గుర్తించవచ్చని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్ శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ ఐలీ శ్రీధర్‌గౌడ్‌లు విరాళాన్ని ఎస్సైకి అందించారు. దీంతో గ్రామస్తులు, వ్యాపారులు, ట్రాక్టర్ ఓనర్లు అందించిన విరాళాల మొత్తం రూ. 84వేలు సేకరించినట్లు తెలిపారు. త్వరలోనే గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, వ్యాపారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గద్దె దించడమే లక్ష్యం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మొగుళ్లపల్లి: నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం కబ్జా చేసి..అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలను బానిసలుగా మార్చుతున్న బీఆర్‌ఎస్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా బీజేపీ సైనికులు పోరాడాలని పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీలో మంత్రి కేటీఆర్ హస్తం ఉందని, వెంటనే ప్రశ్నపత్రాల లీకేజీ దొంగలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేస్తున్న పోరాటానికి విద్యార్థి, యువకుల నుంచి మద్దతు పెరుగుతుండడంతో విద్యార్థి యువకుల దృష్టిని మరల్చేందుకు సీఎం కేసీఆర్ కుట్రలు చేస్తున్నాడన్నారు. ఈనెల 15న 30 లక్షల మందితో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నిరుద్యోగుల మిలియన్ మార్చ్ కార్యక్రమానికి యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అన్నం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య, మత్స్య సెల్ జిల్లా కన్వీనర్ లోకులబోయిన తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి సాయిలు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మోరె వేణుగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బల్గూరి కిషన్‌రావు, యువమోర్చా నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞాత వ్యక్తులకు సహకరించొద్దు



మహాముత్తారం: గూడెంలోకి నిషేధిత మావోయిస్టులు వస్తే సహకరించొద్దని స్థానిక ఎస్సై సుధాకర్ గుత్తికోయలకు సూచించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం మండలంలోని సింగారం గ్రామపరిధిలోని మద్దిమడుగులో గుత్తికోయలతో మాట్లాడారు. ముందుగా పిల్లలకు తినుబండారాలను అందజేశారు. అనంతరం గుత్తికోయలకు మావోయిస్టులవల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనపిస్తే పోలీసులకు సమాచారం అందిచాలని సూచించారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు ఉన్నారు.

సన్‌వ్యాలీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని సన్‌వ్యాలీ పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో కిండర్‌గార్డెన్ ముగించుకొని 1వ తరగతిలో అడుగు పెతున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్, ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అభినందించారు. ప్రతిభ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి భవిష్యత్తులో పై చదువుల్లో విజయం సాధించాలని సూచించారు.

ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు

భూపాలపల్లి అర్బన్: జిల్లా ప్రధాన ఆస్పత్రిలోని టీ హబ్(డయాగ్నోస్టిక్)లో డాటా ఎంట్రీ ఆపరేటర్ నియామకంలో అక్రమాలు జరిగినట్లు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. 15 రోజుల క్రితం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి మెరిట్ లిస్టు విడుదల చేశారు. ఈ లిస్టులో ముందుస్థానంలో ఉన్న వారికి కాకుండా మార్కుల శాతం తక్కువ ఉన్నవారికి ఉద్యోగం కల్పించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన అనేక ఉద్యోగ నియామకాల్లో కూడా ఇటువంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. కొంత మంది దళారులు ముడుపులు తీసుకుంటూ నిబంధనలు పాటించకుండానే ఉద్యోగాలు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. టీహబ్ డీఈఓ నియామకంపై మల్హర్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన మూడెత్తుల సతీష్ అధికారులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెబుతూ ఎవరికి చెప్పినా భయపడేది లేదని సమాధానం ఇచ్చినట్లు సతీష్ ప్రకటనలో తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు.